


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 20 | సంచిక : 363 వెల : 4 మంగళవారం 23 డిసెంబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం



2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



పనాజి,డిసెంబర్ 22: గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరి పాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేర కు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

- 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

నెల్లూరు,డిసెంబర్ 22 : సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే

● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



హైదరాబాద్,డిసెంబర్ 22 : పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...




## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబర్ 22 : నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోని యాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్దరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన



2లో

# యువతకు వేదికగా జనసేన

'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్

గుంటూరు,డిసెంబర్ 22: యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో




పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.



## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

- ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,డిసెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి

రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?

పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు

ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి

పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన

కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు



2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినయోగం అరికట్టడానకే అని వెల్లడి



2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు

హామీలపై మాయ మాటలు చెబితే ఎలా

ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు

మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా ప్రక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**పెద్దపల్లి,డిసెంబర్ 22 :** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీ క్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రా ంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరా బాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచిం చారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబం ధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికా రిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..
# రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌వీఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌వీఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో ఛైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌వీఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

## - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు.

# శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నల్లబెల్లి శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**నల్లబెల్లి : 22 డిసెంబర్: న్యూస్ 9** ప్రఖ్యాత˘ణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటారువిద్యార్థులలో గణితం పై అసక్తిని పెంపొందించేందుకు విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ . వ్యాసరచన. చిత్రలేఖనం. గణిత ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ వక్తులు శ్రీనివాస రామానుజన్ చేసిన అపారమైన గణిత కృషిని విద్యార్థులకు గుర్తుచేస్తూసంఖ్య సిద్ధాంతంఅనంత శ్రేణులు వంటి రంగాల్లో ఆయన చేసిన పరిశోధనలు నేటి శాస్త్రవేత్తలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని తెలియజేశారు కష్ట కాలంలోనూ స్వయం కృషితో ఎదిగిన శ్రీనివాస రామానుజన్ యావత్తు భారతదేశ యువతకు సూర్తిదాయకమని తెలియజేశారు ఈ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర ప్రాఖ్యాతను గుర్తుచేస్తూ ముందు తరాలకు



పరిశోధన వైపు అడుగులు వేయాలని కోరారుఅలాగే విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు గణిత ప్రార్ధన చేయించారు. అలాగే గణిత శాస్త్రానికి సంబంధించిన వడ్డేపల్లి వీరన్న ఇస్లావత్ విజయ్ లను చైర్మన్ రవి గారు శాలువాతో సన్మానించారు. అలాగే విద్యార్థులకు చిత్రలేఖనంలో గణిత ప్రదర్శనశాలలో వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారుఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ సీనియర్ ఆధ్యాపకులు గాదం పో

# మొక్కల పెంపకం పై వినూత్న కార్యక్రమం

**- పర్యావరణ పరిరక్షణ కొరకు యువతతో పాటుగా ప్రకృతి ప్రేమికులు ముందుకు రావాలి- సామాజికవేత్త, ప్రకృతి ప్రేమికుడు రావుల శ్రీనివాస్.**




**మిర్యాలగూడ న్యూస్ :9 ( 22 డిసెంబర్ )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం కి చెందిన రావుల శ్రీనివాస్ అనే సామాజిక వ్యక్తి పర్యావరణ కాలుష్యం పై పట్టణ ప్రజలతో పాటుగా అనేకమంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కొరకు తగిన చర్యలు తీసుకుంటూ వినూత్న రీతిలో రహదారుల వెంబడి ప్లకార్డులతో ప్రదర్శన కార్యక్రమాలు చేస్తూ పట్టణవాసుల అభినందనలు పొందడం జరుగుతుంది.నేటి యువతరంతో పాటుగా ప్రకృతి ప్రేమికులు తను మొక్కల పెంపకంపై కల్పించే అవగాహనతో పర్యావరణ పరిరక్షణ కొరకు ముందుకు రావాలని వారి వంతుగా సమాజం కొరకు పాటుపడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# నల్లబెల్లి మండల్ వ్యాప్తంగా సర్పంచులుగా కొలువులు





**నల్లబెల్లి : డిసెంబర్ 22: న్యూస్ 9** నల్లవెల్లి మండల్ నందిగామ గ్రామం. రేలకుంట గ్రామాలలో నూతనంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయించిన స్పెషల్ ఆఫీసర్ నవీన్. గ్రామ కార్యదర్శి రాజు నందిగామ గ్రామ సర్పంచిగా భూక్య భాస్కర్. మరియు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం రేలకుంట గ్రామ సర్పంచిగా వాంకుడోత్ హేమలత. శ్రీధర్. ఉప సర్పంచ్ గా ఎలబోయిన రఘుపతి చేత ప్రమాణ స్వీకారం చేయించిన స్పెషల్ ఆఫీసర్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసినారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ చిట్యాల తిరుపతి రెడ్డి. సిద్దూరి తిరుపతిరావు బ్లాక్ కాంగ్రెస్ . ఎర్రబెల్లి రఘుపతిరావు. తేజావత సమ్మయ్య. నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిల్ మోహన్. గ్రామ పార్ట నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గడీల శ్రీనివాస్ గౌడ్ అను నేను..

**- గొల్లపల్లి సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన శ్రీనివాస్ గౌడ్:**


**- గొల్లపల్లి లో కొలువుదీరిన నూతన పంచాయితీ కార్యవర్గం:**




**న్యూ 9 కొండాపూర్ :** మండల పరిధిలోని గొల్లపల్లి లో నూతన పంచాయితీ కార్యవర్గం కొలువుదీరింది. ప్రమాణస్వీకార మహెూత్సవంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని గొల్లపల్లి పంచాయితీ కార్యాలయం ఆవరణంలో మండల గ్రామ పరిపాలన అధికారుల సమక్షంలో గొల్లపల్లి సర్పంచ్ గా గడీల శ్రీనివాస్ గౌడ్.ఉప సర్పంచ్ గా బంటు ప్రియాంక నర్సింలు.వార్డు సభ్యులుగా మన్నె రామయ్య.మన్నె ఎల్లయ్య.కుమ్మెర శ్రీకాంత్.వడ్డేపల్లి ప్రమీల సుదర్శన్.గొల్ల శ్రీకాంత్.బంటు సత్యనారాయణ.అన్వర్ అస్మా బేగం.కొత్తగాడి నవనీత వీరారెడ్డి.గోసుల శ్రీకాంత్.వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన పంచాయతీ కార్యవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవయవదానంతో ఐదుగురి జీవితాల్లో వెలుగులు : సతీమణి త్యాగంపై సీపీ సజ్జనార్ ప్రశంసలు

**హైదరాబాద్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
విధి చిన్నచూపు చూసినా.. విచక్షణ కోల్పోని ఆ ఇల్లాలు, తన భర్త మరణంలోనూ అమరత్వాన్ని చూసిందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఐపీఎస్ గారు ప్రశంసించారు. హైదరాబాద్ ఉప్పల్ కి చెందిన రైల్వే ఉద్యోగి శ్రీనివాస్ మర్రి బ్రెయిన్ డెడ్ కావడంతో, వారి సతీమణి రత్నకుమారి గారు తన భర్త కిడ్నీలు, లివర్, గుండె మరియు ఊపిరితిత్తులను దానం చేసి ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపారు.పుట్టెడు దుఃఖంలోనూ సమాజం కోసం ఆలోచించిన ఆ మాతృమూర్తి త్యాగం ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి నుంచి పంజాగుట్ట నిమ్స్ వరకు 'గ్రీన్ ఛానల్' ద్వారా కేవలం 9 నిమిషాల్లో గుండెను తరలించి మరో ప్రాణాన్ని కాపాడిన హైదరాబాద్ సిటీ పోలీసులకు మరియు వైద్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. "అవయవదానం చేద్దాం.. ఆపదలో ఉన్నవారికి పునర్జన్మనిద్దాం" అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



**Press Release from Jeevandan Telangana**

Date: 22-12-2025

Mr. Srinivas Marri s/o Marri Mallaiah, 38 years male resident of Bhavani Nagar, Mallapur, Uppal, Rangareddy, Telangana. He is a Railway Employee (Working as Electrician). While working as an electrician, the victim accidentally slipped and fell from a height of approximately 20 feet. The incident occurred while he was carrying out mechanical work on top of a train, when he suddenly lost balance and fell down on 13th December 2025. Immediately family members took him to Railway Hospital, Hyderabad. For better treatment patient had shifted to private hospital, Hyderabad. After emergency treatment the patient was declared as brain dead on 21st December 2025 at 11:18 PM.

Mr. Srinivas Marri's wife (Mrs. Marri Rathna Kumari) made the heartfelt decision to donate his Kidneys, Liver, Heart and Lungs helping **five patients** in need.

**Donate Organs:**

Kidneys – 02
Liver - 01
Heart - 01
Lungs - 01

Jeevandan Telangana extends its profound gratitude to Mr. Marri Srinivas family, whose noble decision has saved lives and inspiration, the Jeevandan Programme remains dedicated to raising awareness and facilitating organ donation in Telangana.

Jeevandan Programme of Telangana has reached a significant milestone with 199 brain-dead donations recorded in this year, and today was the 200th donation.

A green channel was created for the rapid transport of the donor heart from Yashoda Hospital, Secunderabad to NIMS, Punjagutta covering the distance of 08 km in just 09 minutes.



# పడమటి అనంత్ రెడ్డి అనే నేను.

**- గుంతపల్లి సర్పంచ్ గా పడమటి అనంత్ రెడ్డి ప్రమాణస్వీకారం:**

**- గుంతపల్లి లో కొలువుదీరిన నూతన పంచాయతీ కార్యవర్గం:**



**న్యూస్ 9 కొండాపూర్:** మండల పరిధిలోని గుంతపల్లి గ్రామ సర్పంచ్ గా పడమటి అనంత్ రెడ్డి సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.అయన తో పాటు ఉప సర్పంచ్.వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంత్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గుంతపల్లి సర్పంచ్ గా అపూర్వ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలందరికీ అనంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అన్నారు. గ్రామ అభివృద్ధి. ప్రజా సంక్షేమం.పారిశుద్ధ్యం.త్రాగునీరు.వీధి దీపాలు.వంటి మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక కార్యచరణ రూపొందించి పనులను అమలు చేస్తానని ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా పారదర్శకంగా పాలన కొనసాగిస్తానని స్పష్టం చేశారు. అందరి సహకారంతో గుంతపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం తీర్చిదిద్దుతానని తెలిపారు.

# ఎనుమాములలో అధునాతన వంటశాల యంత్రాల ప్రారంభోత్సవం









**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
నగరంలోని ఎనుమాములలో ఇస్కాన్ అక్షయ పాత్ర ఆధ్వర్యంలో, హెచ్ డి బి సహకారంతో ఏర్పాటు చేసిన అధునాతన వంటశాల యంత్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. గౌరవ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి గారు, గౌరవ నగర మేయర్ గారు మరియు గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే గారితో కలిసి జిల్లా కలెక్టర్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతన యంత్రాలను ప్రారంభించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై వీడియో కానారేన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
గౌరవ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గారు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ వీడియో కానారేన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ గారు పాల్గొని, జాబితా సవరణ ప్రక్రియపై చర్చించారు.



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహణ









**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):** ఎన్‌డిఎంఎ ఆదేశాల మేరకు వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు మరియు నవయుగ కాలనీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. వరదలు సంభవించినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్ డి ఆర్ ఎఫ్ అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ మరియు ఇతర శాఖల ఆధ్వర్యంలో ఈ విన్యాసాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ గారు పాల్గొన్నారు.

## గాంధీ పేరు తొలగింపుకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిరసన





**వరంగల్, డిసెంబర్ 21, 2025: (న్యూస్9)**
కాంగ్రెస్ పాలనలో దేశం స్వర?యుగాన్ని చూసిందని, పేదల పాలిట ఉపాధి హామీ చట్టం ఒక కల్పవృక్షం లాంటిదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం నుండి గాంధీ పేరు తొలగింపుకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మహనీయుల పేర్లను తొలగించడం సరికాదని హితవు పలికారు.

## దమ్మన్నపేట సర్పంచ్‌గా దుబ్బ అంజయ్య ప్రమాణస్వీకారం: పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**వర్ధన్నపేట, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన దుబ్బ అంజయ్య మరియు ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులు నూతన ప్రజాప్రతినిధుల చేత ప్రమాణస్వీకారం చేయించగా, ఎమ్మెల్యే నాగరాజు గారు సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు మరియు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ, ప్రజాసేవే పరమావధిగా సర్పంచ్ గారు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామం ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి









**హనుమకొండ, డిసెంబర్ 21, 2025, (న్యూస్9):** హనుమకొండలో నిర్వహించిన 4వ నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో అదుతే ప్రతిభ కనబర్చిన విజేతలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఇటువంటి క్రీడలకు తమ ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా తాను పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
క్యాథలిక్ రెడ్డి అసోసియేషన్ ఫాతిమా నగర్ ఆధ్వర్యంలో కాలనీలోని కిండర్ ల్యాండ్ పాఠశాల ఆవరణలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పర్వదినం ప్రేమ, సోదరభావం మరియు శాంతి సందేశాన్ని అందరికీ గుర్తు చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండుగ సారాంశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పున్నం, అసోసియేషన్ అధ్యక్షులు మథ్యూస్ రెడ్డి, కార్యదర్శి ఇన్నా రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు మేరీ, సుమ, %మీా% రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "నన్ను నమ్మి ఓటేసిన ప్రతిఒక్కరికి తోడుంటా" : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):** వరదలు వచ్చిన 24 గంటల్లోనే సహాయక చర్యలు చేపట్టి బాధితులను ఆదుకున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు తెలిపారు. సోమవారం కాజీపేట్‌లోని 47వ డివిజన్ పరిధిలో మోంథా తుఫాన్ బాధితులకు ఎమ్మెల్యే చొరవతో, కృషి, నెస్లే, బాస్కోనెట్ సంస్థల సౌజన్యంతో రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై బాధితులకు సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పాలకులు వరద బాధితులను పట్టించుకోలేదని, కేవలం సందర్శనలకే పరిమితమయ్యారని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను సమీక్షించారని గుర్తుచేశారు. వరద బాధితులకు నెలకు సరిపడా రేషన్‌తో పాటు ఒక్కో కుటుంబానికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందించామని వివరించారు. అదనంగా ప్రత్యేక చొరవతో స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి, ఒక్కో కుటుంబానికి రూ. 1,500 విలువైన నిత్యావసరాలను అందిస్తున్నట్లు తెలిపారు. చెరువుల కట్టలు తెగడం వల్లే ఈ నష్టం వాటిల్లిందని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తనను నమ్మి ఓటేసిన ప్రజలందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజకీయాలకు తావులేకుండా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. సోమవారం రోజున 7వ డివిజన్‌లో రూ. 100 లక్షల (కోటి రూపాయల) నిధులతో చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణం, కల్వర్ట్ నిర్మాణం మరియు పబ్లిక్ గార్డెన్‌లో చిన్నారులకు ఆట వసతుల కల్పన పనులకు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాకాజీ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గారు, అక్కడి డ్రైనేజీ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్న వార్డులకు కనీసం రూ. 50 లక్షలు కూడా కేటాయించలేదని, కానీ నేడు ప్రతి వార్డుకు రూ. 5 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్, ఎమ్మెల్యే నిధులతో పాటు ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవతో నగరాభివృద్ధికి నిధులను సద్వినియోగం చేసుకుంటున్నామని వివరించారు. అభివృద్ధి పనుల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, యూత్ నాయకులు తోట పవన్, మాజీ కార్పొరేటర్ శేఖర్ మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.

# హనుమకొండలో వరద ప్రమాదాలపై మాక్ డ్రిల్ : పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):** తెలంగాణ ప్రభుత్వం మరియు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ( సమన్వయంతో హనుమకొండలో వరద ప్రమాదాలపై ప్రత్యేక మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పాల్గొని సహాయక చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్‌లో భాగంగా వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అత్యవసర ప్రథమ చికిత్స అందించడం మరియు వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. విపత్తు సమయాల్లో ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, రెవెన్యూ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, వాలంటీర్లు మరియు మునిసిపల్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి ముందస్తు సన్నాహక చర్యలు విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఎంతగానో దోహదపడతాయని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పేరుమండ్లగూడెం సర్పంచ్‌గా దూపెల్లి రాకేష్ ప్రమాణస్వీకారం: పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హన్మకొండ, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):** హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పేరుమండ్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన దూపెల్లి రాకేష్, ఉప సర్పంచ్ అనిల్ మరియు వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులు నూతన ప్రజాప్రతినిధుల చేత ప్రమాణస్వీకారం చేయించగా, ఎమ్మెల్యే నాగరాజు గారు సర్పంచ్ రాకేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ రాకేష్ గారు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ముఖ్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్య మరియు ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మాటికీ అవి కూల్చివేతలే.

**కరీంనగర్, డిసెంబర్ 22 :** కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో కొంతమంది స్వార్థం కోసం ఉద్దేశపూర్వకంగా చెక్‌డ్యామ్‌లను కూల్చివేశారని, ఇది తన అనుభవంతో చెప్తున్నానని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్రసింగ్ చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన దర్యాప్తు చేయడంతోపాటు దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం జాప్యం చేసినా అది మరిన్ని చెక్‌డ్యామ్‌లకు ముప్పు తెస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో కూలిపోని చెక్‌డ్యామ్‌లు ఇప్పుడు ఎలా కూలాయన్న కోణంలో ఆలోచిస్తే.. నిజాలు బయటకు వస్తాయని చెప్పారు. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే రైతుల ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా.. మరమ్మతు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని స్పష్టంచేశారు. ఇటీవల కూల్చివేసినట్టు భావిస్తున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల చెక్‌డ్యామ్, పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి చెక్‌డ్యామ్‌ను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేంద్రసింగ్ 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు వారి మాటల్లోనే..జవాబు: నిశితంగా పరిశీలిస్తే అవి ముమ్మాటికి కూల్చివేతలే. జిలెటెన్‌స్టిక్స్‌తో పేల్చివేసినట్టు కనిపిస్తున్నది. సాధారణంగా నీటి ప్రవాహం ఒత్తిడి ఎక్కువగా ఉన్నవైపు బరాజ్ కూలిపోతుంది. నీటి ప్రవాహానికి వ్యతిరేక దిశలో ఉన్న బరాజ్ కూలిపోయే అవకాశం లేదు. ఇది ఎప్పటికీ సాధ్యం కాదు. ఇక్కడ కూలిన బరాజ్‌లు ప్రకృతికి విరుద్ధంగా నీటి ప్రవాహానికి వ్యతిరేక దిశలో కూలిపోయాయి. క్షేత్రస్థాయిలో నిశితంగా చూస్తే పూర్తి వివరాలు అర్థం అవుతాయి.

ప్రశ్న: తనుగుల చెక్‌డ్యామ్ వద్ద మీరుగుర్తించిన ప్రధాన అంశం ఏంటి?

జవాబు: ఈ చెక్‌డ్యామ్‌ను పక్కాగా కూల్చివేశారు. నది మూలను చేరుకున్న సమయంలోనే ఈ విషయాన్ని నేను పసిగట్టాను. ఒక కార్నర్‌లో చెక్‌డ్యామ్‌కు డ్రిల్‌మిషన్‌తో రంధ్రం చేశారు. తర్వాత జిలెటెన్‌స్టిక్స్‌ను అందులో అమర్చి పేల్చివేశారు. దీనిపై నేను ప్రభుత్వానికి ఇచ్చే సలహా ఏమిటంటే.. వీలైనంత త్వరగా కూల్చివేసిన ఆ స్వార్థపరులను పట్టుకోండి. ప్రకృతి విధ్వంసానికి పాల్పడే వారిని, మానవ మనుగడకు ముప్పుగా మారుతున్న వారిని గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రభుత్వం త్వరగా వారిని పట్టుకొని జైల్లో బంధించాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 95వ ఏట సర్పంచ్‌గా ఎన్నిక.. ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తానని ప్రతిన

**సూర్యాపేట, డిసెంబర్ 22 :** ఏడెనిమిది దశాబ్దాలపాటు ఆయన నిస్వార్థంగా తన గ్రామ ప్రజలందరికీ



సేవలందించారు. తలలో నాలుకలాగా ఉంటూ ఎవరికి ఎటువంటి అవసరమొచ్చినా.. చేతనైన సాయం అందించారు. ఎన్నిసార్లు అవకాశం వచ్చినా ఎన్నడూ ఎన్నికల్లో పోటీచేయలేదు. కానీ ఈసారి గ్రామ ప్రజలంతా మూకుమ్మడిగా బలవంతం చేయడంతో తన 95వ ఏట సర్పంచ్‌గా గెలుపొంది రికార్డు సృష్టించారు. ఆయనే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండల కేంద్రం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి.తన సుదీర్ఘ జీవిత అనుభవాలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ పదాలను ఉపయోగిస్తూ పూసగుచ్చినట్టు వివరించగలరు. సర్పంచ్‌గా సోమవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. తనకు చిన్న నాటి నుంచి ప్రజలకు సేవ చేయడం అలవాటైందని చెప్పారు. కుటుంబంలో పెద్దవాళ్లు దేశ స్వాతంత్ర్యోద్యమంలో, నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వ్యవసాయం చూసుకున్నానని తెలిపారు. కుటుంబ పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నానని చెప్పారు.అనుకోకుండా వచ్చిన అవకాశం ఇదిగ్రామంలో కులం, మతం అని చూడకుండా ఏ అవసరం వచ్చినా ఉచితంగా చేసేవాడినని రామచంద్రారెడ్డి చెప్పారు. గ్రామంలో తన సేవలు పొందని కుటుంబం ఒక్కటి కూడా ఉండదని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నో ఉద్యమాలు చూశానని, కానీ తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన ఉద్యమం ఎప్పటికీ గుర్తుండి పోతుందని చెప్పారు. గ్రామ పంచాయతీలు ఏర్పడిన నాటి నుంచి 1981 వరకు గ్రామ సర్పంచ్‌గా తన అన్న పిచ్చిరెడ్డి ఉన్నారని తెలిపారు. ఆ తరువాత తనను సర్పంచ్‌గా ఉండాలని ఎంత ఒత్తిడి వచ్చినా తాను నిలబడకుండా ఇతరులను బరిలోకి దించి గెలిపించుకున్నానని చెప్పారు. తన శ్రీమతి దివంగత సావిత్రమ్మ పేరిట గ్రామంలో శాశ్వతంగా నిలిచిపోయే కొన్ని కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచన తనకు ఉండేదని తెలిపారు.ప్రజలు ఆశించిన సేవలు అందిస్తా'ఈ నా చివరి దశలో నాగారం ప్రజలు ఆదరించిండ్రు. ఎందుకో ఈ చివరి దశలో మళ్లీ నాతో గ్రామానికి సేవలు తీసుకోవాలని కోరుకున్నరు. భగవంతుడు అవకాశం ఇస్తే ఐదేండ్లలో ప్రజలు నా నుంచి ఆశించిన సహాయ సహకారాలు, సేవలు అందిస్తా. ఈ గ్రామానికి పేద ప్రజలు కార్యాలు జరుపుకోవడానికి సౌకర్యం లేదు. నా పాత రెండు బంగ్లాలు తీసేసి ఆ భూమిలో నా భార్య సావిత్రమ్మ పేరిట సొంత డబ్బుతో ఒక భవనం నిర్మించి ఊరికి కానుకగా ఇవ్వాలనుకుంటున్నాను. వంద సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన శివాలయం వద్ద షెడ్లు నిర్మించి, ఆ ప్రాంగణం అభివృద్ధి చేస్తా. 1953లో నేను నిర్మాణం చేయించిన పాఠశాల భవనం స్థానంలో ఇప్పటి అవసరాలకు అనుగుణంగా కొత్త భవనాన్ని విద్యార్థులకు ఇస్తా. నేను కష్టపడి తీసుకొచ్చిన దవాఖానలో మరిన్ని వైద్య సేవలు విస్తరణ చేయిస్తా' అని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం




జీహెచ్‌ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్? కార్పొరేషన్?) డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ రేవంత్? రెడ్డి ప్రభుత్వం నిర?యం తీసుకున్న సంగతి తెలిసిందే.ఆ నివేదిక ఇంత వరకు బయటపెట్టలేదు : జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో 80కి పైగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా ఆ నివేదికను ఇంతవరకు బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు.పూర్తి సమాచారం వెబ్?సైట్?లోనే పెట్టాం : భౌగోళికంగా, జనాభాపరంగా పునర్విభజన జరగలేదని ధర్మాసనం వద్ద విన్నవించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది గత? బుధవారమే కోర్టుకు వివరించారు. దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రక్రియ ముగిసినందున దీంట్లో కల్పించుకోలేమంటూ హైకోర్టు పిటిషన్లను కొట్టివేసింది.

పురపాలక, జీహెచ్?ఎంసీల చట్టాల సవరణ : జీహెచ్‌ఎంసీని దేశంలోనే అతి పెద్ద నగరంగా చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. గ్రేటర్ రూపురేఖలు మార్చాలనే సంకల్పంతో రాష్ట్ర సర్కారు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 నగర, పురపాలక సంస్థల విలీనం చేయాలని నిర?యం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనికోసం మంత్రివర్గంలో చర్చించి శ్రీకారం చుట్టింది. విలీన ప్రక్రియ కోసం పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టాల సవరణ కూడా చేసింది. దీని ద్వారా గ్రేటర్‌లో కొత్తగా కలిపే ప్రాంతాల అభివృద్ధితో పాటు అక్కడి ప్రజలపై ఆస్తిపన్ను, భవన నిర్మాణ అనుమతుల ఫీజులు, ట్రేడ్ లైసెన్స్, ఇతర ఫీజుల భారం పడే అవకాశాలు ఉన్నాయి. అంతేకాదు మహానగరంలో రాజకీయ ముఖచిత్రం కూడా మారబోతుంది.

మంత్రివర్గ నిర?యానికి గవర్నర్ ఆమోద ముద్ర : గ్రేటర్‌లో శివారులోని పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయాలన్న రాష్ట్ర మంత్రివర్గం నిర?యానికి గవర్నర్ జిష?దేవ్ వర్మ ఆమోదం తెలపడంతో జీహెచ్‌ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం 27 స్థానిక సంస్థలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను సైతం విడుదల చేసింది. డిసెంబరు 3వ తేదీ నుంచే ఈ నిర?యం అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. విలీనమైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రికార్డులను స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ఈ బాధ్యతను మున్సిపల్? శాఖ డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు అప్పగించింది.

యథాతథంగా నడపాలని నిర?యం : పాత జీహెచ్ఎంసీ విస్తీర?ం 650 చదరపు కిలో మీటర్లు. శివారులోని 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్‌లో విలీనం చేయడంతో ప్రస్తుత విస్తీర?ం 2053 చదరపు కిలో మీటర్లకు పెరిగింది. ఇంత పెద్ద నగరాన్ని ఒకే గొడుగు కింద పాలించడం సాధ్యమా? అనే ప్రశ్నలు కూడా ప్రభుత్వం ముందున్నాయి. విశాల నగరాన్ని ఒకటిగా ఉంచాలా? రెండు లేదా మూడు నగరపాలక సంస్థలుగా విభజించాలా? అని ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. వాటిపై స్పష్టత వచ్చే వరకు ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్‌ను కొన్నాళ్లపాటు యథాతథంగా నడిపించాలని నిర?యం తీసుకుంది. వచ్చే ఎన్నికల్లోపే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన సైతం జరిగే అవకాశాలు ఉన్నాయి.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హన్మకొండ, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని రాంనగర్ గ్రామంలో మృతుల కుటుంబాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బుర్ర నవీన్, బుర్ర కళ్యాణ్ నివాసాలకు ఆయన వెళ్లారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం, అదే గ్రామంలో అనారోగ్యంతో మరణించిన బోయినపల్లి సోమేశ్వరరావు గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర సేవలు అనిర్వచనీయం: మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు










**వరంగల్, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**

పేద విద్యార్థుల ఆకలి తీర్చడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అనిర్వచనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు కొనియాడారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల ప్రాంతంలో ఇస్కాన్ అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ హబ్‌లో సోమవారం వారు పర్యటించారు. సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా హెచ్‌డిబి సహకారంతో ఇక్కడ ఏర్పాటు చేసిన అధునాతన వంటశాల యంత్రాలను నగర మేయర్ గుండు సుధారాణి గారితో కలిసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవ అనే రీతిలో అక్షయపాత్ర సంస్థ పనిచేస్తోందని తెలిపారు. బలహీన వర్గాల ఆకలి తీర్చడానికి హెచ్‌డిబి సంస్థ తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కిచెన్ ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమన్నారు. ఇక్కడ మొత్తం వంట ప్రక్రియ అత్యాధునిక స్టెరిలైజ్డ్ యంత్రాల ద్వారా జరుగుతుందని, దీనివల్ల ఆహారం ఎంతో పరిశుభ్రంగా (హైజీనిక్) ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఈ సంస్థకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని, ఇక్కడి నుంచే తన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూడా ఆహారం సరఫరా అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అక్షయపాత్ర నిర్వాహకులు మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ సర్పంచ్‌గా చిటూరి రాజు ప్రమాణస్వీకారం : పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**వర్ధన్నపేట, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన చిటూరి రాజు మరియు ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఇతర ప్రతినిధుల చేత అధికారులు ప్రమాణస్వీకారం చేయించగా, ఎమ్మెల్యే నాగరాజు గారు వారిని శాలువాతో సత్కరించి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవే లక్ష్యంగా నూతన సర్పంచ్ పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ముఖ్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్య మరియు ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

www.news9-india.com
news9.india | News9India_ | news9telugudaily
న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 23 డిసెంబర్ 2025


# చంద్రు తండా సర్పంచ్‌గా భూక్యా నీల ప్రమాణస్వీకారం: పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వర్ధన్నపేట, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని చంద్రు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన భూక్యా నీల మరియు ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అధికారులు నూతన ప్రజాప్రతినిధుల చేత ప్రమాణస్వీకారం చేయించగా, ఎమ్మెల్యే నాగరాజు గారు సర్పంచ్ భూక్యా నీల గారిని శాలువాతో సత్కరించి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు తండాకు విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ, తండా అభివృద్ధి మరియు ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ గారు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన




ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ముఖ్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్య మరియు ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం సర్పంచ్‌గా లావణ్య ప్రమాణస్వీకారం : పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హన్మకొండ, డిసెంబర్ 22, 2025, (న్యూస్9):**
హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నికైన సందరాజు లావణ్య – సంతోష్ మరియు ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులు నూతన ప్రజాప్రతినిధుల చేత ప్రమాణస్వీకారం చేయించగా, ఎమ్మెల్యే నాగరాజు గారు సర్పంచ్ లావణ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారి సమక్షంలో గ్రామస్తులు ఆమెను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ గారు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్య మరియు ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.సర్పంచ్ లావణ్య గారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న కోతుల బాధను వదిలించేందుకు బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే కొండెంగను తెప్పించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలన్నింటినీ దశలవారీగా పూర్తి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సర్కార్ ధోకా.. అక్రెడిటేషన్ కార్డుల్లో భారీగా కోత

**హైదరాబాద్, డిసెంబర్ 22** : రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులను కాంగ్రెస్ సర్కారు దారుణంగా వంచించింది. జర్నలిస్టులు స్టేటస్ సింబల్‌గా భావించే అక్రెడిటేషన్ కార్డుల్లో భారీగా కోతపెట్టింది. జర్నలిస్టుల కండ్లు బైర్లు కమ్మేలా కొత్త అక్రెడిటేషన్ల జారీ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు సీఎస్ రామకృషా?రావు సోమవారం జీవో 252ను జారీచేశారు. ఇక నుంచి రెండు రకాలైన కార్డులిస్తామని, అక్రెడిటేషన్‌కార్డు, మీడియా కార్డు రూపంలో ఇవి ఉంటాయని తెలిపారు. అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుందని, డెస్క్ జర్నలిస్టులు మీడియా కార్డును కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే వాడుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ కార్డులివ్వనున్నారు. అది కూడా వెబ్‌సైట్లకు మాత్రమేనని స్పష్టంచేశారు. ఈ కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ కార్డులకు భారీగా కోతపడుతుందని జర్నలిస్టు సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం గతంలో 23 వేల కార్డులివ్వగా, కొత్త జీవోతో 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉన్నదని జర్నలిస్టు సంఘాల నేతలు చెప్తున్నారు.




కోతల నిబంధనలురెండేండ్ల కాలానికి కార్డులిస్తారు. మొదటి, చివరి ఆరు నెలల్లో కార్డుల రీప్లేస్‌మెంట్ నిషేధం
డూప్లికేట్ కార్డు ఫీజు రూ.250కి పెంచారు. పైగా కార్డు కోల్పోతే పోలీసు ఎఫ్ఐఆర్ తప్పనిసరిగతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేది. ఇప్పుడు రద్దు చేశారు. స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులిస్తారు.గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్ట్‌లకు ప్రత్యేక కోటా ఉండేది. ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో అదీ కార్టూనిస్ట్‌ల వరకే పరిమితం చేశారు.రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్‌కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలి. జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి. వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదు.
ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒకకార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దుచేశారు. ఇది వరకు జిల్లాస్థాయిలో కార్డులిచ్చేవారు.ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదు. కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలి.
విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్‌పై 'అక్రెడిటెటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదు. ముద్రించరాదు.గతంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నడూ లేని విధంగా ఆకస్మిక తనిఖీలు చేస్తారన్న నిబంధన పొందుపరిచారు. ఐఅండ్‌పీఆర్ కమిషనర్, కలెక్టర్లు, అధికారులు, కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేస్తారు.
గ్యారెంటీలకు పాతర

# పబ్బుల్లో ఆగని డ్రగ్స్ గబ్బు! - మత్తు ముఠాల చేతిలో పావులుగా డీజేలు



**హైదరాబాద్** నగరంలోని పలు పబ్బులు అసాంఘిక కార్యక్రమాలకు వేదికలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న పబ్బులపై కొరడా ఝళిపించేందుకు మూడు కమిషనరేట్ల పరిధిలోని పోలీసులు సిద్ధమవుతున్నారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈగిల్, హెచ్‌న్యూ, టాస్క్‌ఫోర్స్, ఎస్‌వోటీ విభాగాలు వాటిపై దృష్టి పెట్టాయి.
గోవా, ముంబయి, బెంగళూరు ప్రాంతాల్లో ఉండే నైజీరియన్లు నగరానికి డ్రగ్స్ పంపించనున్నట్లుగా పోలీసులకు సమాచారం అందుతోంది. మత్తుపదార్థాలను విక్రయిస్తూ, వినియోగిస్తూ పట్టుబడ్డ నిందితులు, వారికి పరిచయం ఉన్న స్మగ్లర్లపై పోలీసులు నిఘా పెడుతున్నారు. ఈ క్రమంలోనే తనిఖీల కోసం హెచ్‌న్యూ డ్రగ్స్ పరీక్షల కిట్లను కొనుగోలు చేస్తోంది. తద్వారా మత్తుదందాల ఆగడాలకు చెక్? పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.
యువతను ఆకర్షించేందుకు : వినోదం ముసుగులో యువతను ఆకర్షించేందుకు కొన్ని పబ్బులు మత్తుపదార్థాల(డ్రగ్స్? కల్చర్) సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాయి. కేవలం డ్రగ్స్ తీసుకోవడానికే కొంతమంది పబ్బులకు వెళ్తున్నట్లుగా తెలుస్తుంది. కొందరు నైజీరియన్లు ఏజెంట్ల ద్వారా పబ్బుల దగ్గరే మత్తుపదార్థాలను విక్రయిస్తున్నారు. ఈ ఏడాది మాల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసు దర్యాప్తులో 3 పబ్బుల పాత్ర బయటపడింది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఈ పబ్బులకు నిందితులు తరచూ వెళ్లి మత్తుపదార్థాలను తీసుకున్నట్లు తేలింది. డ్రంకెన్ డ్రైవ్ తరహాలో కొత్త ఏడాదిలో డ్రగ్స్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రత్యేక కిట్లు సిద్ధం చేశారు.
%పావులుగా డీజేలు : మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంలో డీజే(డిస్క్ జాకీ)లు పావులుగా మారుతున్నట్లుగా పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వస్తోంది. నగరంలో అధికారికంగా, అనధికారికంగా సుమారు 100కుపైగా పబ్బులు ఉన్నాయి. వినియోగదారుల్ని ఆకర్షించేందుకు పబ్బుల నిర్వాహకులు వీకెండ్స్?లో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించి గోవా, బెంగళూరు, ముంబయి, దిల్లీ నగరాల్లో ఉండే డీజేలను నగరానికి తీసుకొస్తారు. ఇక్కడి వారు ఇతర నగరాలకు వెళ్తుంటారు. మరికొంతమంది సొంతంగా సంగీత ఈవెంట్లను నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే వారికి డ్రగ్స్ సరఫరా గ్యాంగ్?లు, నైజీరియన్లతో సంబంధాలు ఏర్పడుతున్నాయి. తొలుత ఆనందం కోసం మత్తుపదార్థాలను . క్రమంగా వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.
డ్రగ్స్? సరఫరాదారులకు కేంద్రంగా పబ్బులు : హైదరాబాద్? నగరంలోని కొన్ని పబ్బులు డ్రగ్స్ సరఫరాదారులు, వినియోగదారులకు కేంద్రంగా మారుతున్నాయి. మద్యం సేవించిన మత్తులో సంగీతాన్ని ఆస్వాదించేందుకు ఏర్పాటు చేస్తున్న పబ్బులు, డ్రగ్స్? దందాకు కేంద్ర బిందువుగా తయారయ్యాయి. కొంతకాలంగా మత్తు పదార్థాల వినియోగదారులు, డ్రగ్ పెడ్లర్లు తరచూ పబ్బుల్లో చిక్కుతున్నారు. పబ్బులను కేంద్రంగా చేసుకోని అమ్మకాలు జరుగుతుండటమనేది వివాదాస్పదమవుతోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీసులు పబ్బుల కార్యకలాపాలపై దృష్టిసారించారు.న్యూ ఇయర్? వేడుకలకు పోలీసుల నిబంధనలు ఇవే : నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు సంబంధించి క్లబ్?లు, బార్?లు, హోటళ్లకు నగర సీపీ సజ్జనార్? కీలక మార్గదర్శకాలు చేశారు. డిసెంబర్? 31వ తేదీ రాత్రి, జనవరి 1 హ్యాపీ న్యూ ఇయర్ వేడుకల నిర్వహణకు స్టార్? హోటళ్లు, క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్‌ల నిర్వాహకులు 15 రోజుల ముందుగానే తమకు దరఖాస్తు చేసుకుని తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. ఈ సందర్భంగా పబ్?లు, బార్?ల నిర్వాహకులకు పలు నిబంధనలు విధించారు.
పబ్‌లు, బార్లలో మైనర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు
మత్తుపదార్థాలు(డ్రగ్స్?) విక్రయించినా, వాడినా కేసులు తప్పవు
సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.
గెస్ట్?ల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు తగినంత సిబ్బంది ఉండాలి.
వేడుకల్లో అశ్లీల డ్యాన్సులు, అసభ్యత ఉండొద్దు
కెపాసిటీకి మించి పాస్‌లు/టికెట్లు/కూపన్లు ఇవ్వొద్దు.
బహిరంగ ప్రదేశాల్లో లౌడ్‌స్పీకర్లు, డీజేలను రాత్రి 10 గంటలకు నిలిపివేయాలి.
పార్టీల్లో బాణసంచా పేల్చేందుకు అనుమతి లేదు.
వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలి.

# వణుకుతున్న సంక్షేమం.. ఇగంలో చన్నీళ్ల స్నానాలు గురుకులం విద్యార్థుల నరకయాతన


**హైదరాబాద్, డిసెంబర్22 ():** ఎముకలు కొరికే చలిలో చన్నీళ్ల స్నానం. కిటికీలు, తలుపులేని భవనాల్లో రాత్రంతా వణుకుతూ పడుకోవాల్సిన దుస్థితి. అసలే రాష్ట్రాన్ని అతి కనిష' ఉషో?గ్రతలు వణికిస్తున్న తరుణంలో గురుకులాల విద్యార్థుల నిత్య చలి కష్టాలు అన్నీఇన్నీ కావు. ఉదయం 7 గంటలలోపే చల్లని నీటితో కాలకృత్యాలు తీర్చుకోవల్సిందే., దుప్పటి కప్పుకుని పండుకున్నా ఆగని ఇగంలో లేచి తరగతులకు తయారవ్వాల్సిందే. పిల్లల బాధచూడలేక తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నా, సర్కార్‌లో చలనం లేదు, నిబంధనల్లో మార్పు రాదు. కాగితాలకే పరిమితమైన వేడినీళ్ల ముచ్చటకు అతీగతీ లేదు. ఆరోగ్యం సహకరించక చదువు సక్రమంగా కొనసాగించలేకపోతున్నామని విద్యార్థుల గోడు ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదు.నిబంధనలతో ఇబ్బందులుఉదయం 7 గంటల్లోగా స్నానాలను పూర్తిచేయాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. వెరసి గురుకుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చన్నీటి స్నానం చేయలేక హడలెత్తిపోతున్నారు. విద్యార్థుల అవస్థలపై తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నా సర్కారులో చలనంలేదు. ఇటు నిబందనలు సడలించడం లేదు. అటు విద్యార్థులకు వేడినీళ్లను ఇవ్వకుండా చోద్యం చూస్తున్నది.రాష్ట్రవ్యాప్తంగా సాధారణ కనిష' ఉషో?గ్రతలు 4 నుంచి 6 డిగ్రీలకు తగ్గాయి. 19 జిల్లాల్లోనైతే సింగిల్ డిజిట్ ఉషో?గ్రతలే నమోదైనట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మంతోపాటు, ఏజెన్సీ ఏరియాల్లో చలి తీవ్రత ఇంకా దారుణంగా తయారైంది. ఈ క్రమంలో ప్రభుత్వం గురుకుల విద్యార్థులపై మాత్రం దృష్టి సారించడం లేదు. పైగా నిరుడు ప్రభుత్వం తీసుకొచ్చిన కామన్ టైంటేబుల్ ప్రస్తుతం చలి నేపథ్యంలో విద్యార్థులకు మరింత శాపంగా మారింది. కామన్ టేబుల్ ప్రకారం విద్యార్థులు ఉదయం 5–5.15 గంటలకు నిద్ర లేవాలి, 6 గంటల వరకు యోగా, వ్యాయామం, 7 గంటల వరకు కాలకృత్యాలు, స్నానాలు పూర్తి చేయాలి. 7.45 వరకు అల్పాహారం చేసి, 8 గంటల వరకు కిచెన్ ఇన్‌స్పెక్షన్, 8.15 గంటల వరకు ప్రేయర్ ఆ తర్వాత తరగతులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం ఉదయం 10 గంటలు దాటినా చలితీవ్రత తగ్గకున్నా ఉదయం 7 గంటల లోపే స్నానాలను పూర్తి చేయడం పిల్లలకు సవాలుగా మారింది. తీవ్ర చలిలో, చల్లని నీటి స్నానంతో విద్యార్థులు వణుకుతున్నారు.తర వేళల్లోనూ కష్టవేస్నానాలు చేయడానికి ఉదయం కాకుండా ఏదో సమయంలో అవకాశమిద్దామని చూసినా సర్కార్ టైంటేబుల్ ప్రకారం ఆ పరిస్థితి లేదని గురుకుల టీచర్లు వివరిస్తున్నారు. ఉదయం 8.15 గంటల నుంచి ప్రతి 45 నిమిషాల చొప్పున 11.15 గంటల వరకు మొత్తం 4 క్లాస్‌లను నిర్వహించాల్సి ఉందంటున్నారు. 10 నిమిషాల స్వల్ప విరామం అనంతరం 11.25 తరగతులు ప్రారంభమై మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఆ రెండు క్లాసులు నిర్వహిస్తారు. 12.45–1.30 గంటల వరకు 5, 6, 7వ తరగతుల విద్యార్థులకు లంచ్ కొనసాగుతుంది. 1.45–2.30 గంటల వరకు పర్సనల్ టైం ఉంటుంది. 12.45–1.25 గంటల వరకు 8 నుంచి ఆ పై తరగతులకు 7వ పీరియడ్, 1.25–2.15 వరకు లంచ్, 2.15–2.30 వరకు పర్సనల్ టైం ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు గాదె ఇన్నయ్యను అరెస్టు చేసిన ఎన్ఐఏ

హైదరాబాద్ : పీపుల్స్‌వార్ మాజీ నేత, సామాజిక కార్యకర్త, భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, గాదె ఇన్నయ్య ఎలియాస్ ఇన్నారెడ్డి(64)ని ఎన్ఐఏ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మావోయిస్టు విప్లవాన్ని కొనసాగించేలా ప్రేరేపిస్తున్నారనే ఆరోపణలతో హైదరాబాద్ ఎన్ఐఏలో ఆయనపై బీఎన్ఎస్ (భారత న్యాయ సంహిత 152 సెక్షన్, యూఏ(పీ)యాక్ట్(ఉపా చట్టం) 1967 సెక్షన్లు 13, 39 కింద నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేసినట్లుగా ప్రకటించారు. హైదరాబాద్ ఎన్ఐఏ(జాతీయ దర్యాప్తు సంస్థ) డీఎస్పీ కాకి రాహుల్‌తేజ నేతృత్వంలో 20 మందితో కూడిన బృందం ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం రేగడితండా గ్రామశివారులోని టీబీ తండాలో ఇన్నయ్య దంపతులు నిర్వహిస్తున్నటువంటి 'మా ఇల్లు ప్రజాదరణ అనాథాశ్రమానికి చేరుకుంది. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ప్రశ్నించగా తాము పోలీసులమని ఇన్నయ్యతో మాట్లాడాలని చెప్పారు. అక్కడే ఉన్న గాదె ఇన్నయ్యను అదుపులోకి తీసుకుని ఆయన వద్ద ఉన్న మూడు మొబైల్? ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 14 రోజుల రిమాండ్ : ఎన్ఐఏ పోలీసులు దాదాపు రెండు గంటలపాటు ఆశ్రమంలో సోదాలు చేయడంతోపాటు ఇన్నయ్యను విచారించారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తున్నట్లుగా ప్రకటించి మెమోను ఆయన భార్యకు అందించారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కేసుల స్పెషల్? కోర్టులో హాజరుపరచగా ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ అరెస్ట్‌ను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ తెలంగాణ కార్యదర్శి పోటు రంగారావు, పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక కన్వీనర్ సాంబమూర్తి వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. వికల్ప్‌ది బూటకపు ఎన్‌కౌంటర్ అని వారు అనుమానం వ్యక్తం చేసినందుకు ఉపా చట్టం కింద అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని వివరించారు. వికల్ప్ అంత్యక్రియల సభలో ప్రసంగం నేపథ్యం : ఇన్నయ్య గతంలో పీపుల్స్‌వార్‌లో దాదాపు 20 సంవత్సరాల పాటు క్రియాశీలకంగా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెరాసలో క్రియాశీలపాత్ర పోషించి అనంతరం విభేదాలతో పార్టీ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం రేగడితండా శివారులో ఓ అనాథాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవలే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కట్ట రాంచంద్రారెడ్డి ఎలియాస్ వికల్ప్ అంత్యక్రియల్ని ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని తీగలకుంటపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం నిర్వహించిన సభలో ఇన్నయ్య ప్రసంగించారు. అది ఓ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రసారమైంది. దీంతో మావోయిస్టు పార్టీకి మద్దతు ఇవ్వడాన్ని ప్రోత్సహించారని, మావోల కార్యకలాపాల్ని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉన్నారని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవిధంగా, విప్లవాన్ని కొనసాగించేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారంటూ జాతీయ దర్యాప్తు సంస్థ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే ఆదివారం ఆయన్ని అరెస్ట్ చేసినట్లుగా తెలిసింది. ఎన్ఐఏ న్యాయస్థానం వద్ద ఇన్నయ్య భార్య పుష్ప మీడియాతో మాటాడుతూ "సంతాపసభలో మాట్లాడినందుకు అరెస్ట్ చేశారు. మాటాడటమే తప్పు అంటే ఎలా? ఆశ్రమం నిర్వహణ మా ఇద్దరిపైనే ఆధారపడింది. తొందరంగా విడుదల చేయాలని కోరుతున్నాం" అని కోరారు. "ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మావోయిస్టు పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు, మావోయిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా గాదె ఇన్నయ్య మాట్లాడిన వీడియో ప్రకారం మేము అరెస్టు చేస్తున్నామని అధికారులు చెప్పారు. ఆ ఇంటర్వ్యూ ఇచ్చి రెండు మూడు నెలలైంది. ఈ రోజు ఆదివారం కావడంతో కోర్టు ఉండదనే కారణంతోనే అరెస్టు చేశారు. సుమారు నలభై యాభై మంది పదికార్లలో వచ్చి అతడు పారిపోతాడేమోనని చుట్టూ పెట్టారు. ప్రజల మనిషి ఎటూ పోడూ. తల్లిలాంటి పార్టీపైన ఎంతో కొంత ప్రేమ ఉంటుందే తప్ప అతడు ఎటూపోడు"

# బుక్‌ఫెయిర్ సొసైటీ అక్రమాలు వెలుగులోకి నిజమెంత



**హైదరాబాద్, డిసెంబర్ 22:** కొన్ని పుస్తకాలు రుచి చూడాలి. మరికొన్నింటిని మింగాలి. ఇంకొన్నింటిని నమిలి జీర్ణం చేసుకోవాలి' అంటారు ఓ ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త. దీన్ని అక్షరాలా హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ పాత కార్యవర్గం నిజం చేశారా? అంటే అవుననే అంటున్నారు కొత్తకార్యవర్గ సభ్యులు. కాకపోతే పుస్తకాల సారాన్ని జీర్ణంచేసుకోవడం కాదు. పుస్తకాల పండుగను అడ్డుపెట్టుకొని 2014 నుంచి 2022 వరకు బాధ్యతలు నిర్వర్తించిన అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి కోయ చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర రావు... ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ ప్రస్తుత కార్యవర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారు బాధ్యతలు నిర్వర్తించిన పదేళ్లకు సంబంధించిన ఆర్థికలావాదేవీల తాలూకూ రసీదులు, మినిట్ పుస్తకాలు, ఓచర్లు, బ్యాంకు స్టేట్మెంట్‌కు సంబంధించి ఒక్క కాగితం కూడా తమకు అప్పగించలేదని ప్రస్తుత అధ్యక్షుడు, కవి యాకూబ్ చెప్పారు. (ఆదివారం) బుక్‌ఫెయిర్ సొసైటీ ప్రత్యేకంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జావాబుదారీగా లేని కారణంగానే కోయ చంద్రమోహన్‌కు చెందిన తెలంగాణ పబ్లికేషన్ స్టాల్ నిరాకరించామని స్పష్టం చేశారు. అదీ ముందస్తుగా నాలుగు సార్లు లేఖలు పంపించినా అవతలి వారి నుంచి స్పందన రాకపోవడంతో సర్వసభ్య కమిటీ సమష్టి నిర్ణయంతో చర్యలు తీసుకున్నామని తెలిపారు. అతని చిత్తశుద్ధి లేమిని తెలంగాణ అస్తిత్వానికి ముడిపెట్టడం సమంజసం కాదని ఆక్షేపించారు. ఇప్పటికైనా తాము అడిగిన వాటిని వారంలోగా అందిస్తానని లేఖరాసిస్తే, తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాల్ కేటాయిస్తామని ప్రకటించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి



**మంచిర్యాల, డిసెంబర్ 22:** రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ జిల్లా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద (సోమవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో



**హైదరాబాద్ :** త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని చెప్పారు. బిహార్‌లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుని, తెలంగాణలోనూ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా : హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎల్‌వోలతో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్?లో ఎస్ఐఆర్ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేసి, దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎస్?ఐఆర్ నిర్వహించిన తర్వాత 7.5 కోట్ల మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. అందుకు ఎలాంటి సమస్య రాలేదు. వాటిపై ఫిర్యాదు కూడా రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాలేదు" అని వివరించారు. "తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో ఉంటారు. ఇప్పటికే ఎస్ఐఆర్ చేసిన చోట్ల చనిపోయిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్లు వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్ఐఆర్ ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్‌వోనే. ప్రస్తుతం దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్ ఎన్నికలను పరిశీలించారు" డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్ పాల్గొన్నారు. ఆధార్ కార్డు కేవలం ఐడెంటిటీ కార్డు కాదు : ఈ సమావేశంలో బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానాలిచ్చారు. పట్టణ ప్రాంతాల పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని కొనియాడారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి రూ.12 వేలు : ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని అన్నారు. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్‌ను కలిగి ఉండాలని చెప్పారు. బీఎల్?వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచామని తెలిపారు. ఆధార్ కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమేనని, ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదని జ్ఞానేశ్‌కుమార్ అన్నారు. ఓటరు నమోదులో ఆధార్ కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనని సీఈసీ వివరించారు. 65 లక్షల మంది పేర్లను తొలగింపు : ఎలక్షన్ కమిషన్ బిహార్‌లో ఇటీవల ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలూ వచ్చాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది.

# రాచకొండ పరిధిలో ఈ ఏడాది పెరిగిన నేరాల సంఖ్య



రాచకొండ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 4,414 కేసులు నమోదయ్యాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం 2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 28, 626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కిడ్నాప్ కేసులు 579 నమోదు కాగా, ఫోక్సో కేసులు 1,224 నమోదయ్యినట్టు తెలిపారు. మర్డర్ ఫర్ గెయిన్ కేసులు 3,దోపిడీ ( 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీ 589 , వాహనాల చోరీలు 876 , సాధారణ చోరీలు 1, 161 ,హత్యలు 73 , అత్యాచారాలు 330 , వరకట్నం చావులు 12 ,గ ృహ హింస 782 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈఏడాది 20 కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం స్వాధీనం చేసుకుని 668 మంది నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇందులో 256 డ్రగ్స్ కేసులు నమోదు చేశామని, ఇందులో 2,090 కిలోల గంజాయి, 35 కిలోల గంజాయి చాక్లలెట్లు, 34 కేజీల హ్యాశిష్ ఆయిల్ , 216 గ్రాముల ఎండీఎంఏ , 10 కిలోల ఓపీఎం, 242 గ్రాముల హెరాయిన్ , 35 కిలోల గసగసాల సామగ్రి సీజ్ చేసినట్లు వివరించారు.

# కేసీఆర్‌ది అంతా నటనే: మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, డిసెంబర్ 22:** బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి క ృషా?రావు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు. యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నా రు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యా మ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్ట రీ ఎందుకుతెరిపించలే దనిమంత్రిజూపల్లికృష్ణారావు ప్రశ్నించారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు మిగతా టైమ్‌లో ఐక్యతతో అభివృద్ధి చేసుకోవాలి



**సూర్యాపేట :** తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూప రేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు.

# నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలి



**మునుగోడు, డిసెంబర్ 22 :** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాలకవర్గంతో కలిసి ప్రాచీన శివరామ ఆలయంలో పూజలు నిర్వహించి, చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందరేగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేటాయించి అభివ ృద్ధికి పాటుపడాలని కోరారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని చెప్పారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకుని మునుగోడు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్రత్యేక అధికారి, మునుగోడు సూపరింటెండెంట్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల , మాజీ ప్రజా ప్రతినిధులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. తాజాగా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో (ఫుడ్ పాయిజన్ సంఘటన కలకలం రేపింది. యూనివర్సిటీ హాస్టల్‌లో భోజనం చేసిన అనంతరం దాదాపు 25 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలిసింది. ఆహారం కలుషితం కావడంతో విద్యార్థులు డీహైడ్రేషన్, వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో యూనివర్సిటీ సిబ్బంది వెంటనే స్పందించి బాధిత విద్యార్థులను చికిత్స నిమిత్తం రాజేంద్రనగర్‌తో పాటు సమీప ప్రాంతాల్లోని పలు హాస్పిటల్స్‌కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు తెలిసింది.

# మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో కూటమికి భారీ విజయం




**మహారాష్ట్ర :** మహారాష్ట్రలో నిన్న ఆదివారం జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి(బీజేపీ, శివసేన,ఎన్సీపీ) 288 మున్సిపల్ కౌన్సిల్స్, నగర పంచాయతీలకు జరిగిన పోటీలో కూటమి 207 స్థానిక సంస్థల అధ్యక్ష పదవులు గెల్చుకుంది. అంటే దాదాపు 70 శాతం విజయాన్ని కైవసం చేసుకుంది. మహావికాస్ అఘాడియా (ఎంవిఏ, కాంగ్రెస్, శివసేన ఎన్సీపీ శరత్ పవార్) సమిష్టిగా పోరాడినా 44 స్థానాలకే పరిమితం అయ్యింది. కూటమి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నగర పంచాయతీలలో పట్టు నిరూపించుకుంది. రాబోయే అసెంబ్లీ లేదా ఇతర ప్రధాన ఎన్నికలకు ముందు ఈ మున్సిపల్ కౌన్సిల్ ఫలితాలు ఒక సెమీ ఫైనల్ లాంటివి అంటారు.బీజేపీ 117 మున్సిపల్ అధ్యక్ష పదవులు గెల్చుకుంటే, శివసేన 53, ఎన్సీపీ 37 పదవులు గెల్చుకున్నాయి. కాంగ్రెస్ 28, ఎన్సీపీ() 7,శివసేన () 9 స్థానాలను గెల్చుకుంది. ఎన్నికల సంఘంలోని నమోదైన పార్టీలు 4 స్థానాలు గెలుచుకోగా, 23 మున్సిపల్ అధ్యక్ష స్థానాలు గుర్తింపు లేని రిజిస్ట్రర్డ్ పార్టీలకు దక్కాయి. 5 స్థానాలను స్వతంత్ర అభ్యర్థులు గెల్చుకున్నారు. ఇంత గొప్ప ఘన విజయాన్ని అందించిన మహారాష్ట్ర ఓటరు మహాశయులకు ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ హిందూ దేశం రాజ్యాంగ ఆమోదం అవసరం లేదు



**కోల్‌కతా :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఇప్పటికే హిందూ దేశమని . దానికి రాజ్యాంగ ఆమోదం అవసరం లేదని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.. దీనికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమా? భారత్ హిందూ దేశం అన్నది కూడా అలాంటి సత్యమే. హిందుత్వ భావజాలాన్ని విశ్వసించే ఆర్ఎస్ఎస్.. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి పార్లమెంటు చట్టాన్ని సవరించాలా..? వద్దా..? అనే దాని గురించి పట్టించుకోదు. ఎందుకంటే మేము హిందువులం. మన దేశం హిందూ దేశం. రాజ్యాంగ పీఠికలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అభ్యంతరం లేదు. భారతదేశాన్ని మాతృభూమిగా భావించి, భారతీయ సంస్కృతిని గౌరవించి, ఇక్కడి పూర్వీకుల వారసత్వాన్ని గౌరవించే వ్యక్తి ఉన్నంత వరకూ భారత్ హిందూ దేశంగానే ఉంటుంది. ఎందుకంటే హిందుస్థాన్ అనేది పుట్టుకతోనే హిందూ దేశం. ఇది సత్యం' అని వ్యాఖ్యానించారు.

# బీజేపీకి విరాళంగా రూ.6654 కోట్లు 68 శాతం పెరిగిన డొనేషన్లు



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తం విరాళాలుఅందాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6654 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందినట్లు తెలుస్తోంది. సభ్యత్వం రికార్డుల ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ నిలిచింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఆ పార్టీకి గత ఏడాదితో పోలిస్తే 68 శాతం విరాళాలు పెరిగినట్లు ఎన్నికల సంఘం రిపోర్టులో తెలిసింది. డిసెంబర్ 8వ తేదీన ఆ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈసీ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు ఉన్నది. 20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు.ఆ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 30, 2025 వరకు విరాళాలు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఏపీ, ఒడిశా, జమ్మూకశ్మీర్, హర్యానా, జార?ండ్,మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి 3967 కోట్లు విరాళంగా అందాయి. అయితే ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. బీజేపీకి వచ్చిన డోనేషన్లలో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చినట్లు తేల్చారు. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ 2180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ 757 కోట్లు, న్యూ డెమోక్రాటిక్ ఎలక్టోరల్ ట్రస్టు 150 కోట్లు డోనేట్ చేశాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు 3112.5 కోట్లు బీజేపీకి విరాళంగా వచ్చినట్లు తెలిసింది.సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు సంస్థ 95 కోట్లు, వేదాంత 67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ 65 కోట్ల, బజాజ్ గ్రూపు కంపెనీలు 65 క్షోల, డిరైవ్ ఇన్వెస్టిమెంట్స్ సుమారు 50 కోట్లు విరాళం ఇచ్చాయి. మలాబార్ గోల్డ్ 10 కోట్లు, కళ్యాణ్ జ్యులర్స్ 15 కోట్లు, హీరో గ్రూపు 23 కోట్లు, దిలీప్ బిల్డ్‌ఐకాన్ గ్రూపు 29 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ 35 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ 6 కోట్లు, జిరోదా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 1.5 కోట్లు విరాళం అందజేశాయి.

# దో నమోనే యోగి ఆదిత్యనాథ్ వర్సెస్ అఖిలేశ్ యాదవ్



**లక్నో:** యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలకు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కౌంటర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కొడైన్ దగ్గు మందుపై వేసిన ఓ ప్రశ్నకు ఇవాళ సీఎం యోగి ఆదిత్యనాథ్ బదులిస్తూ దేశంలో ఇద్దరు నమోనా వ్యక్తులు ఉన్నారని, ఒకరు ఢిల్లీ, ఒకరు లక్నోలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ ఇద్దరూ చర్చలు జరుగుతున్న సమయంలో దేశం విడిచి వెళ్తారని యోగి ఆరోపించారు. ఆయన తన వ్యాఖ్యల్లో పరోక్షంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్‌ను ఉద్దేశించినట్లుగా ఉన్నది..విధానసభలో సీఎం యోగి చేసిన వ్యాఖ్యలకు సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ తన ఎక్స్ అకౌంట్‌లో కౌంటర్ ఇచ్చారు. సీఎం యోగి వ్యాఖ్యలను తిప్పికొట్టారు. బీజేపీలో అంతర్గతంగా సమస్యలు ఉన్నాయని, లక్నోలో ఉన్న యోగి, ఢిల్లీలో ఉన్న ప్రధాని మోదీ మధ్య సఖ్యత సరిగా లేదని, ఆ విషయాన్ని సీఎం యోగి తన వ్యాఖ్యల్లో చెప్పినట్లు అఖిలేశ్ ఆరోపించారు. వందల కోట్ల దగ్గుమందు వ్యాపారం జరిగిందని, వందల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. అయితే ఆ ఆరోపణలను బీజేపీ కొట్టిపారేసింది.

# శాంతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర



అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామాన్ని అనుమతించే సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియాబిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 'శాంతి' బిల్లుకు ఇటీవల రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి.కొత్త చట్టం ప్రకారం.. ప్రైవేట్ కంపెనీలుసహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం, థోరియం() వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన, పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి.ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం.. అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా.. ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేంద కు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా అన్నారు మోదీ.

# మావోయిస్టులకు మరో భారీ దెబ్బ



**రాయ్‌పూర్, డిసెంబర్ 22:** ఆపరేషన్ కగార్‌తో కకావికలమైన మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశాయి. తద్వారా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను అవి భగ్నం చేశాయి. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులు అక్రమంగా నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని అవి గుర్తించాయి. అందులోని భారీ ఆయుధాలు, సింగిల్ షాట్ రైఫిల్స్, డిటోనేటర్లు, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నాయి. అలాగే భద్రతా దళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం భద్రతా బలగాలు, పోలీసులు పేల్చేశారు. 2026, మార్చి మాసంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతోన్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార?ండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. వారికి రివార్డు అందజేసి.. జన జీవన స్రవంతిలో కలవాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి.

# ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యంపై దాడి ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు



**పశ్చిమ బెంగాల్ :** 1.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించే యత్నం? బీజేపీ లక్ష్యం పశ్చిమ బెంగాల్ లో దాదాపు 1.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడమేనని మమతా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును లాక్కోవడం అంటే ప్రజల స్వరం నొక్కివేయడమేని ఆమె అన్నారు. అసోంలో ఎన్నికలు ఉన్నప్పటికీ అక్కడ ఎందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించలేదని మమతా ప్రశ్నించారు. ఎన్నికలు జరిగే అసోంలో ఎస్ఐఆర్ అవసరం లేదంటారా? మరి బంగాల్?లో మాత్రమే ఎందుకు తొందర? అని ఈసీ తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.బయట నుంచి ప్రజలను తీసుకొస్తున్నారా?బీజేపీ రాష్ట్రంలోకి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని మమతా ఆరోపించారు. "నిన్న బర్ద్వాన్‌లో బీహార్ రిజిస్ట్రేషన్ ఉన్న 50 మోటార్ బైకులు డెలివరీ అవుతుండటం నేను చూశాను. ఎన్నికల కోసం బయటి నుంచి జనాలను ఇక్కడికి తీసుకురావాలని చూస్తున్నారు" అని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధ ృవీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు.బీఎల్ఏలకు మమతా సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా పరిశీలకులను నియమించడం కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్లకు మమతా సూచించారు. అందరు బీఎల్ఏలు ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, బ్లాక్ అధ్యక్షులతో సంప్రదింపులు జరపాలని, ఏ చిన్న తప్పిదం జరిగినా వెంటనే పార్టీకి తెలియజేయాలని ఆదేశించారు మమతా బెనర్జీ.మరోవైపు, బంగాల్?లో ఎన్నికల సంఘం 58 లక్షల ఓట్లనుస ఇటీవల తొలగించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ అధికారులు విడుదల చేశారు. పేర్లు తొలగించిన ఓటర్లలో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, 12 లక్షల మంది తప్పిపోయారని, 1.38 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇతర కారణాలతో మరో 57 వేల మంది పేర్లను తొలగించినట్లు తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల ద ృష్ట్యా రాష్ట్రంలో సర్ పనులను నవంబరు 4న ప్రారంభించారు. ఈ పనులకు మొదట నెల మాత్రమే గడువు విధించగా తర్వాత వారం రోజులు, మరోసారి 3 రోజులు గడువును పొడిగించారు. ఈ మేరకు ఇటీవల పనులు ముగిశాయి. ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడంతో నేటినుంచి జనవరి 17 వరకు వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు అవకాశం ఇవ్వనున్నారు. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 2026లో ప్రచురిస్తారు.

# భయపడి కాదు అందుకే దేశం వీడి వచ్చా



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని.. దేశంలో హింస సర్వసాధారణ విషయంగా మారిపోయిందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా మండిపడ్డారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం.. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో పూర్తిగా విఫలమైందని, అల్లర్లను అదుపు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఆమె ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఆమె ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఈ మెయిల్ ఇంటర్వ్యూలో.. ఆమె బంగ్లాదేశ్ ప్రస్తుత స్థితిగతులపై విస్తుపోయే విషయాలను వెల్లడించారు. అలాగే తాను దేశం ఎందుకు వీడారో కూడా క్లారిటీగా చెప్పేశారు.జులైలో జరిగిన ఆందోళనల్లో కీలక పాత్ర పోషించిన రాజకీయ కార్యకర్త షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య దేశంలో కొత్త హింసాకాండకు తెరలేపిందని హసీనా పేర్కొన్నారు. "ఈ దారుణ హత్య యూనస్ పాలనలో పెచ్చుమీరిన అరాచకత్వానికి నిదర్శనం. దేశం అంతర్గతంగా అస్థిరతకు గురవడమే కాకుండా.. పొరుగు దేశాలతో ఉన్న సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయి. మైనారిటీలపై దాడులు, అరాచకాలు చూస్తుంటే అంతర్జాతీయ వేదికపై బంగ్లాదేశ్ విశ్వసనీయత కోల్పోతోంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారుతీవ్రవా దులకు అడ్డాగా బంగ్లాదేశ్ యూనస్ ప్రభుత్వం తీవ్రవాదులకు మద్దతు ఇస్తోందని హసీనా తీవ్ర ఆరోపణలు చేశారు. జైల్లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాదులను విడుదల చేయడం, రాడికల్ సంస్థ జమాతే ఇస్లామీపై నిషేధం ఎత్తివేయడం వంటి నిర్ణయాలు దేశ సెక్యులర్ మూలాలను దెబ్బతీస్తున్నాయని ఆమె విమర్శించారు. "యూనస్ రాజకీయ నాయకుడు కాదు, దేశాన్ని పాలించే అనుభవం ఆయనకు లేదు. తీవ్రవాదులు ఆయనను ఒక ముసుగులా వాడుకుంటున్నారు. క్యాబినెట్‌లో సైతం తీవ్రవాద భావజాలం ఉన్నవారికి చోటు కల్పించడం దక్షిణ ఆసియా సుస్థిరతకే ప్రమాదం" అని హెచ్చరించారు.

# ఆపరేషన్ సిందూర్‌లో మమ్మల్ని ఆదుకుంది అదే



**ఇస్లామాబాద్:** పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గడగడలాడింది. చివరకు కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణను ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడుల సందర్భంగా తమకు దైవిక సాయం అందిందని వ్యాఖ్యానించారు. ఆ అనుభూతి తమకు కలిగిందని కూడా చెప్పుకొచ్చారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన జాతీయ ఉలేమా కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తూ మునీర్ ఈ కామెంట్స్ చేశారు. తాజాగా వెలుగులో కొచ్చిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సంచలనంగా మారాయి. 'ఆ దైవిక సాయాన్ని మేము అనుభూతి చెందాము' అని ఆయన అన్నారుఈ సందర్భంగా తాలిబాన్ల గురించి కూడా మునీర్ ప్రస్తావించారు. వారికి పాకిస్థా న్ కావాలో లేక ఉగ్ర సంస్థ టీటీపీ కావాలో నిర్ణయించుకోవాలని అన్నారు. సరిహద్దు మీదుగా చొరబడుతున్న ఉగ్రవాదులు అంద రూ అఫ్గాన్ జాతీయులేనని అన్నారు. 'టీటీపీ దళాల్లో చేరుతున్న వారిలో 70 శాతం మంది అఫ్గానీలే. మరి పాకిస్థానీ చిన్నారుల రక్తాన్నీ అఫ్గానీలు కళ్ల చూస్తున్నట్టే కదా' అని అన్నారు. కాబట్టి పాక్ కావాలో టీటీపీ కావాలో అఫ్గానిస్థాన్ తేల్చుకోవాలని అన్నారు. ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తరువాత వరుసగా నాలుగు రోజుల పాటు పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌తో పాటు పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై భారత్ భీకర దాడులు చేసి కోలుకోలేని దెబ్బకొట్టింది. చివరకు బెంబేలెత్తిన పాక్ భారత్ ముందు కాల్పుల విరమణ ప్రతిపాదనను తెచ్చింది. అయితే, భారత్, పాక్ మధ్య రాజీ కుదిర్చింది తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటిం చుకున్నారు. పాక్ కూడా ట్రంప్ మాటనే వల్లెవేసింది. అయితే, ఈ వివాదంలో ఇతరుల జోక్యం లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ ముందుగా శాంతి ప్రతిపాదన తెచ్చిందని పేర్కొంది.

# విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కాను ంది. ఈ టోర్నీలో ఇప్పటికే టీమిండియా వెటర న్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడు తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు చేరా రు. ఈ టోర్నీకోసం పంజాబ్ 18 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టీమిండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మలకు ఇందులో అవకాశం కల్పిం చారు. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్ ప్రీత్ సింగ్, రమణ్ దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. అయితే కెప్టెన్ ఎవర నేది మాత్రం వెల్లడించలేదు.పంజాబ్ తమ ఏడు లీగ్ దశ మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడను ంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబైతో తలపడ నుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తా యి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీకి వారు ఎన్ని మ్యాచ్‌లకు అందు బాటులో ఉంటారో చూడాలి.విజయ్ హజారే ట్రోఫీకి పంజాబ్ జట్టు:శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారాన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.

# గిల్ కెరీర్‌కు బీసీసీఐ చెక్



టీమిండియా స్టార్ ఓపెనర్, కాబోయే మూడు ఫార్మాట్ల కెప్టెన్‌గా భావించిన శుభ్‌మన్ గిల్?కు బీసీసీఐ ఊహించని షాక్ ఇచ్చింది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. వైస్ కెప్టెన్ హోదాలో ఉన్న ఆటగాడిని ఏకంగా జట్టు నుంచే తప్పించడం క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా, ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా సెలక్టర్లు ఎంపిక చేశారు.బీసీసీఐ, సెలక్టర్ల మధ్య జరిగిన అంతర్గత గందరగోళమే గిల్ ఉద్వాసనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందే గిల్‌ను టీ20ల్లో కీలక ఆటగాడిగా, భవిష్యత్తు నాయకుడిగా మార్చాలని ఒక ప్రణాళిక రచించారు. విరాట్ కోహ్లీ గతంలో పోషించిన యాంకర్ పాత్రను (ఒకవైపు వికెట్ పడకుండా కాపాడుతూ ఇతరులకు అటాక్ చేసే అవకాశం ఇవ్వడం) గిల్‌కు అప్పగించాలని భావించారు. ఈ క్రమంలోనే గిల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఖాయమని భరోసా ఇచ్చారు. కానీ మారిన టీ20 ఫార్మాట్ వేగం ముందు గిల్ నెమ్మదైన ఆటతీరు టీమ్ మేనేజ్‌మెంట్‌ను అసంతృప్తికి గురిచేసింది.గిల్ తన చివరి 15 టీ20 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. ఒకవైపు పవర్ ప్లేలో భారీ స్కోరు సాధించాలనే ఒత్తిడి, మరోవైపు ఇన్నింగ్స్‌ను నిలబెట్టాలనే బాధ్యత.. ఈ రెండింటి మధ్య గిల్ నలిగిపోయాడు. స్ట్రైక్ రేట్ పడిపోవడంతో పాటు నిలకడగా పరుగులు రాకపోవడంతో సెలక్టర్లు కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదు. అదే సమయంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో అదరగొట్టిన ఇషాన్ కిషన్, నిలకడగా రాణిస్తున్న సంజూ శాంసన్ వైపు మొగ్గు చూపారు.ఈ మొత్తం ఎంపిక ప్రక్రియలో కమ్యూనికేషన్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. జట్టు ప్రకటన వచ్చే వరకు కూడా తనను తొలగిస్తున్నారనే విషయం గిల్‌కు తెలియదట. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గానీ, కోచ్ గౌతమ్ గంభీర్ గానీ అతడికి ఈ విషయం ముందే చెప్పకపోవడం చర్చనీయాంశమైంది. 25 ఏళ్ల వయసులోనే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఆశించిన ఆటగాడికి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచకప్ బెర్త్ మిస్ అవ్వడం అతడి కెరీర్‌కు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆసియా చేజారె ఫైనల్లో పాక్ చేతిలో భారత్ ఓటమి



దుబాయ్ : అండర్-19 ఆసియాకప్‌లో యువ భారత్‌కు చుక్కెదురైంది. ఆదివారం జరిగిన టోర్నీ ఫైనల్లో టీమ్ండియా 191 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో చిత్తుగా ఓడింది. రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి టైటిల్‌ను ఒడిసిపట్టుకుందామనుకున్న యువ భారత్ ఆశలపై దాయాది పాక్ నీళ్లు గుమ్మరించింది. పాక్ నిర్దేశించిన 348 పరుగుల లక్ష్యఛేదనలో టీమ్ఇండియా 26.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. అలీ రెజా (4/42), హుజైఫా అఫ్సాన్ (2/12), అబ్దుల్ సుభాన్ (2/29) ధాటికి భారత యువ బ్యాటర్లు వరుస విరామాల్లో వికెట్లు కోల్పో యారు. టోర్నీలో సూపర్‌ఫామ్ మీద ఉన్న వైభవ్ సూర్యవంశీ(26), ఆరోన్ జార్జ్(16), విహాన్ మల్హోత్ర(7), అభిజ్ఞాన్ కుందు(13) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు.పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ పాక్ బౌలర్లు చెలరేగడంతో మన బ్యాటర్లు చేష్టలుడిగిపోయారు. అంతకుముందు సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 172, 17ఫోర్లు, 9 సిక్స్‌లు) భారీ సెంచరీతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 347/8 స్కోరు చేసింది. పసలేని భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ సమీర్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఆసియాకప్‌లో పాక్ తరఫున అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. సమీర్‌కు తోడు అహ్మద్ హుస్సేన్ (56) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. దీపేశ్ దేవేంద్రన్ (3/83), కిలాన్ పటేల్ (2/44) ఫర్వాలేదనించారు. సమీర్ మిన్హాస్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.కాలి దుమ్ముతో సమానం ధాటిగా ఆడే క్రమంలో వైభవ్ వికెట్ పారేసుకొన్నాడు. అతడు అవుటై తిరిగి వెళ్తున్న సమయంలో పాక్ బౌలర్ అలీ రెజా సంబరాలు సూర్యవంశీకి ఆగ్రహం తెప్పించాయి. దీంతో వెనక్కితిరిగి నోటికి పనిచెప్పిన వైభవ్.. నువ్వు నా బూటుకు అంటిన దుమ్ముతో సమానం అన్నట్టుగా వేలు చూపిస్తూ సంజ్ఞ చేశాడు. అంతకుముందు భారతకెప్టెన్ ఆయుష్ అవుటై వెళ్తున్నప్పుడు కూడా అలీ రెజా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించాడు. దీంతో డగౌట్‌కు వెళ్తున్న ఆయుష్ ఆగ్రహంతో వెనక్కి వచ్చి ఏదో అన్నాడు.ట్రోఫీని బహూకరించిన నఖ్వీఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) చీఫ్, పాకిస్థాన్ మంత్రి అయిన మొహిసిన్ నఖ్వీ విజేతలకు పతకాలు, ట్రోఫీని ప్రదానం చేశారు. అయితే, భారత్‌కు చెందిన ప్రతినిధులు ఎవరూ ఈ కార్యక్రమంలో కనిపించలేదు. రన్నరప్ చెక్‌ను అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మిర్వాసి అష్రఫ్ చేతుల మీదుగా భారత కెప్టెన్ ఆయుష్ అందుకొన్నాడు. కాగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. నఖ్వీ నుంచి భారత సీనియర్ జట్టు ఆసియా కప్‌ను అందుకొనేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే.

# ఈఎంఐలు మరింత తగ్గనున్నాయ్
## న్యూ ఇయర్ వేళ ఆర్బీఐ మరో శుభవార్త



దేశ ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. గతంలో 5.50 శాతంగా ఉన్న రెపో రేటును 5.25 శాతానికి పరిమితం చేసింది. మూడు రోజుల పాటు జరిగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్బీఐ ప్రకటనతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. దీని వల్ల ఫ్లోటింగ్ రేటు వడ్డీ ఆప్షన్ ఎంచుకుని లోన్లు తీసుకున్నవారిని ఈఎంఐ తగ్గనుంది. అలాగే కొత్తగా తీసుకు నేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందనున్నాయి. ఈ క్రమంలో త్వరలో ఆర్బీఐ మరోసారి శుభవార్త అందించనుందని తెలుసో ంది. అదేంట ంటే..?ఆర్బీఐ మరోసారి రెపో రేటును తగ్గిచంనుందని తెలుస్తోంది. ఫిబ్రవరిలో మరోసారి ఆర్బీఐ మానీటరీ పాలసీ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌లో చర్చించి రెపో రెటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశముందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో తెలిపింది. ఇదే జరిగితే ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న రెపో రేటు 5 శాతానికి పడిపోనుంది. దీని వల్ల లోన్ల ఈఎంఐలు భారీగా తగ్గనున్నాయి. అంతేకాకుండా అతి తక్కువ వడ్డీకే కొత్తగా రుణాలు పొందే అవకాశముంది. ఫిబ్రవరి లేదా ఏప్రిల్‌లో ఆర్బీఐ మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించనుంది. కఠినమైన పరిస్థితుల క్రమంలో ఫిబ్రవరిలోనే సమావేశం జరిగే అవకాశముందని, రెపో రేటును తగ్గించే అవకాశం ఖచ్చితంగా ఉందని తన రిపోర్టులో వెల్లడించింది.రెపో రేటును 5 శాతానికి దిగువకు కూడా తగ్గించే అవకాశం లేకపోలేదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో పొందుపర్చింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించి ధరల ఒత్తిళ్ల గురించి ఆర్బీఐ పలుమార్లు ప్రస్తావించిన క్రమంలో రెపో రేటును తగ్గించే అవకాశాలే ఉన్నాయని అంచనా వేసింది. ఈ ఏడాదిలో ఇప్పటికే నాలుగుసార్లు రెపో రెపో తగ్గించారు. వచ్చే ఏడాదిలో తగ్గిస్తే రుణాలు మరింత చవకకు లబిఅ వకాశముంది. మరి ఆర్బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# కొత్త ఏడాదిలో పసిడి ధరలు తగ్గుతాయా



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. దీపావళికి ముందు బంగారం ధర గణనీయంగా పెరిగింది. కానీ తరువాత అది క్రమంగా తగ్గింది. ఇప్పుడు మరోసారి బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగి ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. 2025లో బంగారం ధర దాదాపు 73-75 శాతం పెరిగింది. 2025 జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.78,000గా ఉంది. ఇప్పుడు డిసెంబర్ నెలలో అదే 10 గ్రాములకు రూ.1,37,000కి చేరుకుంది. గత 46 సంవత్సరాలలో బంగారం ధర ఇంతగా పెరగడం ఇదే మొదటిసారి. అందుకే పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలా వద్దా అని ఆలోచిస్తున్నారు.బంగారం ధరలు 10 గ్రాములకు రూ.135,590 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. లో బంగారం ధరలు రూ.1,34,200 వద్ద ఉన్నాయి. అక్టోబర్ 2023 నుండి బంగారం ధరలు దాదాపు 139 శాతం పెరిగాయి. బంగారం, వెండి ఒక సంవత్సరంలో చాలా రాబడిని ఇచ్చాయి. అందుకే ఈ ధర రాబోయే సంవత్సరం అంటే 2026లో కూడా పెరుగుతుందా అనేది ప్రశ్న చాలా మందిలో ఉంది. నిపుణుల అంచనాల ప్రకారం.. బంగారం ధర వచ్చే ఏడాది కూడా ఇదే విధంగా పెరగవచ్చు.మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ రాహుల్ కలాంత్రి ప్రకారం.. ప్రస్తుతం ప్రపంచ స్థాయిలో పెద్ద సంఘటనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంగారం, వెండి గత వారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. %ఖూ% సెంట్రల్ బ్యాంక్, ఫెడరల్ రిజర్వ్ రెపో రేటును తగ్గించడం వల్ల వెండి ధర గణనీయంగా పెరిగింది. ఈ సంవత్సరం వెండి ధర దాదాపు 100 శాతం పెరిగింది. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ, పెట్టుబడిదారులు ఒక వ్యూహాన్ని రూపొందించుకోవాలి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు, బంగారం ధరల తగ్గుదల మంచి పెట్టుబడి అవకాశంగా ఉంటుంది.

# 2026లో జిడిపి భారత వృద్ధి ఎలా ఉండబోతుంది
## అమెరికా సంస్థ సంచలన రిపోర్ట్!




ప్రపంచ ఆర్థిక మందగమనం మధ్య, భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. భారతదేశం 2025లో 7.6 శాతం, 2026లో 6.7 శాతం వృద్ధిని సాధించగలదు. ఈ రేట్లు భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా చేస్తాయి. ఆ నివేదిక ప్రకారం.. ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు భారతదేశాన్ని చైనా, పాశ్చాత్య దేశాల నుండి వేరు చేస్తున్నాయని నివేదిక పేర్కొంది.ఈ నివేదిక చైనా ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. 2026లో %+ఞూ% వృద్ధి 4.8 శాతంగా ఉంటుందని అంచనా. గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. చైనా తయారీ రంగం ఇప్పటికీ బలంగా అభివృద్ధి చెందుతోంది, తక్కువ ధరలకు అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల దాని సామర్థ్యం చెక్కుచెదరకుండా ఉంది. బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త జాన్ హాట్జియస్ ప్రకారం, అధిక సుంకాలు ఉన్నప్పటికీ, చైనా ఎగుమతులపై ప్రభావాన్ని ఎక్కువగా భర్తీ చేసింది.అయితే చైనా దేశీయ ఆర్థిక వ్యవస్థలోని అనేక ప్రాంతాల్లో బలహీనత కొనసాగుతుందని కూడా నివేదిక పేర్కొంది. 2026ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు లో ఆస్తి రంగం %+ఞూ% వృద్ధిని దాదాపు 1.5 శాతం పాయింట్లు ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. బలమైన తయారీ, బలహీనమైన దేశీయ డిమాండ్ చైనా కరెంట్ ఖాతా మిగులు విస్తరణకు దారితీస్తాయని భావిస్తున్నారు, ఇది రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విన్నర్ ప్రైజ్ మనీకి కోతపెట్టిన డీమాన్



బిగ్ బాస్ సీజన్ 9.. గ్రాండ్ ఫినాలే మొదలైంది. గత వారం రోజులుగా ఈ సీజన్ విన్నర్ ఎవరనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. కళ్యాణ్, తనూజ ఇద్దరిలో ఒకరు ఈ సీజన్ విన్నర్ కానున్నారు. టాప్ 5 స్థానంలో సంజన ఎలిమినేట్ కాగా.. ఎవరు ఊహించని విధంగా నాలుగో స్థానంలో బయటకు వచ్చేశాడు ఇమ్మాన్యుయేల్. సీజన్ మొదటి నుంచి ఎంటర్టైన్మెంట్ తో అలరిస్తూ.. టాస్కులలో అదరగొట్టేశాడు. అలాగే సోషల్ మీడియా లెక్కల ప్రకారం అత్యధిక ఓటింగ్ తో ఇమ్మాన్యుయేల్ మూడవ స్థానంలో ఉన్నాడు. కానీ బిగ్ బాస్ లెక్కలు వేరు కదా.. అందరికీ ఊహించని విధంగా నాలుగో స్థానంలో బయటకు వచ్చేశాడు.ఇదిలా ఉంటే.. టాప్ 3గా డీమాన్ పవన్, కళ్యాణ్ పడాల, తనూజ ఉన్నారు. వీరిలో ఒకు బయటకు వచ్చారు. మూడవ స్థానంలో డీమాన్ పవన్ బయటకు వచ్చేశాడు. టాప్ 3ని ఆకర్షించేందుకు రూ.15 లక్షల సూట్ కేస్ ప్రైజ్ తో హౌస్ లోకి అడుగుపెట్టారు. భర్త మహశయులకు విజ్ఞప్తి సినిమా ప్రమోషన్లలో భాగంగా హీరోయిన్లు ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతితో కలిసి బిగ్ బాస్ స్టేజ్ పైకి వచ్చారు రవితేజ. వీరిద్దరు సూట్ కేస్ తీసుకుని లోపలికి వెళ్లారు. టాప్ 3లో ఉన్నవారిలో ఒకరికి ఈ సూట్ కేస్ ఆఫర్ చేశారు.ఈ ఆఫర్ తనూజ రిజెక్ట్ చేయగా.. డీమాన్ ఈ ఆఫర్ తీసుకున్నారు. దీంతో టాప్ 3లో డీమాన్ రూ.15 లక్షల సూట్ కేస్ తో బయటకు వచ్చారు. ఇక ఇప్పుడు టాప్ 2 కంటెస్టెంట్స్ తనూజ, కళ్యాణ్ మధ్య విన్నర్ ఎవరనే ఉత్కంఠ నెలకొంది.

# భాషతో నాకేం పని హద్దులు దాటితేనే అవకాశాలు



వెండితెరపై ఒక వెలుగు వెలుగుతున్న ఆ తార గురించి ఇప్పుడు ఇండస్ట్రీ మొత్తం చర్చించుకుంటోంది. కేవలం అందంతోనే కాకుండా తన నటనతో కోట్ల మంది మనసులను గెలుచుకుంది. ఒకప్పుడు సీరియల్స్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది, ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు ఒక వెలుగు వెలుగుతోంది. ముఖ్యంగా తెలుగులో ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. క్లాస్ అయినా మాస్ అయినా తనదైన నటనతో మెప్పించడం ఈమె ప్రత్యేకత. ఇప్పుడు తాజాగా ఈ భామ తన సినీ ప్రయాణం గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తనకు భాషలతో పనిలేదని, సరిహద్దులు దాటి నటించడమే ఇష్టమని చెబుతున్న ఈ నటి మరెవరో కాదు.. మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మృణాల్, వరుసగా పెద్ద ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. హాయ్ నాన్న లాంటి సినిమాలతో తనలోని వైవిధ్యాన్ని చాటుకుంది. ఇప్పుడు కేవలం తెలుగుకే పరిమితం కాకుండా అటు హిందీలో కూడా క్రేజీ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సాధారణంగా హీరోయిన్లు ఒక భాషలో సక్సెస్ రాగానే అక్కడే స్థిరపడిపోతుంటారు. కానీ మృణాల్ మాత్రం విభిన్నమైన మార్గాన్ని ఎంచుకుంది. తనకు కథ నచ్చితే అది ఏ భాష అయినా సరే నటించడానికి సిద్ధమని కుండబద్దలు కొట్టి చెబుతోంది.తాజాగా మృణాల్ మాట్లాడుతూ.. "నేను ఒక భాషకు మాత్రమే పరిమితం కావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక నటిగా అన్ని రకాల సంస్కృతులను, భాషలను అనుభవించాలని నా కోరిక. చెరగని ముద్ర వేసిన మృణాల్, వరుసగా పెద్ద ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. హాయ్ నాన్న లాంటి సినిమాలతో తనలోని వైవిధ్యాన్ని చాటుకుంది. ఇప్పుడు కేవలం తెలుగుకే పరిమితం కాకుండా అటు హిందీలో కూడా క్రేజీ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సాధారణంగా హీరోయిన్లు ఒక భాషలో సక్సెస్ రాగానే తెలుగు సినిమాల్లో నటించడం వల్ల నాకు ఎంతో గౌరవం దక్కింది. ఇక్కడి ప్రేక్షకులు నన్ను తమ ఇంటి ఆడబిడ్డలా ఆదరిస్తున్నారు. అదే సమయంలో హిందీలో కూడా మంచి సినిమాలు వస్తున్నాయి. భాష అనేది కేవలం భావవ్యక్తీకరణకు ఒక సాధనం మాత్రమే అని నేను నమ్ముతాను. మంచి కథ ఉంటే ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి నటిస్తాను" అని మనసులో మాట బయటపెట్టింది.మృణాల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు టాలీవుడ్ లో చర్చనీయాంశమైంది. పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి ఆలోచనలు ఉన్న హీరోయిన్లకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. ప్రస్తుతం ఈమె అగ్ర హీరోల సరసన నటించేందుకు సైన్ చేస్తోంది. అటు బాలీవుడ్ లో కూడా తన క్రేజ్ ఏమాత్రం తగ్గకుండా చూసుకుంటోంది. గ్లామర్ పాత్రల కంటే పెర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలకే ఈమె మొగ్గు చూపుతోంది. ఈ స్పీడ్ చూస్తుంటే భవిష్యత్తులో ఈ చిన్నది ఇండియన్ సినిమాలోనే టాప్ హీరోయిన్ గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా భాషా సరిహద్దులను చెరిపేస్తూ మృణాల్ సాగిస్తున్న ఈ ప్రయాణం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



## ఎక్కువగా కనిపించాలని ఆ డైరెక్టర్

# ప్యాడింగ్ చేసుకోమన్నాడు

భారతీయ సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ రాధిక ఆప్టే. విభిన్న కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనదైన నటనతో కట్టిపడేసింది. తెలుగు, హిందీ, తమిళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాతృత్వాన్ని ఆస్వాదిస్తుంది. కొన్నాళ్ల క్రితం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన రాధిక.. సినిమాలకు దూరంగా ఉంటుంది. ఇటీవలే ఆమె కథానాయికగా నటించిన సాలి మొహబ్బత్ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధిక.. తన కెరీర్ మొదట్లో ఎదురైన పరిస్థితుల గురించి చెప్పుకొచ్చింది.సౌత్ ఇండస్ట్రీలో ఓ సినిమా చేస్తున్న సమయంలో డైరెక్టర్ ప్యాడింగ్ చేసుకోమని చెప్పారని తెలిపింది. ఎక్కువగా కనిపించేలా చేయాలని .. అందుకే ప్యాడింగ్ చేసుకోమన్నారని.. అప్పుడు తనకు చాలా ఇబ్బందిగా అనిపించిందని తెలిపింది. "సౌత్ ఇండియాలోని ప్రతి ఇండస్ట్రీ నుంచి అద్భుతమైన సినిమాలు వస్తున్నాయి. నేను దక్షిణాదిలో కొన్ని సినిమాలు చేశాను. ఆ మూవీ షూటింగ్ సమయంలో కఠినమైన పరిస్థితులు ఎదుర్కొన్నాను. ఆ మూవీ షూటింగ్ సెట్ లో నేను ఒక్క అమ్మాయినే ఉన్నాను. బ్రెస్ట్ పెద్దగా కనిపించేందుకు ప్యాడింగ్ చేయాలని అన్నారు. తప్పక ఒప్పుకున్నాను. అయినా ఇంకా ప్యాడింగ్ చేయాలని అన్నారు. వెంటనే నేను కుదరదు అని చెప్పాను. అప్పుడు నాకు మేనేజర్ లేదు. ఒక్కదాన్నే అమ్మాయిని" అంటూ చెప్పుకొచ్చింది.రాధిక ఆప్టే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఆమె పలు చిత్రాల్లో నటించింది. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేసింది. అలాగే తన శరీరం, బరువు హెచ్చుతగ్గులు, ఇండస్ట్రీలో ఒత్తిళ్ల గురించి అనేక విషయాలు బయటపెట్టింది.

# సమంత-శోభితతో నాగ చైతన్య క్యూట్ లింక్



అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సెలబ్రిటీ కపుల్ తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీని ఘనంగా కాకుండా సింపుల్‌గా జరుపుకున్నారు. పెళ్లైనప్పటి నుంచి వీరి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా నాగ చైతన్య, తన భార్య శోభితతో పాటు ఆమె సోదరిలతో కలిసి దిగిన ఓ ఫ్యామిలీ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. ఈ పిక్ అక్కినేని అభిమానులతో పాటు సాధారణ నెటిజన్లలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఈ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా మారడానికి ఓ ఆసక్తికర కారణం ఉండటమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.సెలబ్రిటీల ఫ్యామిలీ ఫోటోలు వైరల్ కావడం కామనే. కానీ ఈ ఫోటోలో శోభిత సోదరి కనిపిస్తుండగా, ఆమె పేరు 'సమంత' కావడమే నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షించింది. నాగ చైతన్య మరదలి పేరు సమంత ధూళిపాళ్ల కాగా, వృత్తిరీత్యా ఆమె డాక్టర్ అని తెలుస్తోంది. చై %-% శోభిత పెళ్లి వేడుకల్లోనూ ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయితే కాకతాళీయంగా చైతన్య మాజీ భార్య పేరు, రెండో భార్య సోదరి పేరు ఒకటే కావడంతో సోషల్ మీడియాలో దీనిపై విస్తృత చర్చ మొదలైంది. ఇక 'ఏమాయ చేసావే' సినిమాతో తొలిసారి కలిసి నటించిన నాగ చైతన్య %-% సమంత రూత్ ప్రభు ప్రేమలో పడి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కానీ వ్యక్తిగత కారణాలతో నాలుగేళ్లు తిరక్కుండానే పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు.అనంతరం రెండేళ్ల గ్యాప్ తర్వాత చైతన్య, నటి శోభిత ధూళిపాళతో ప్రేమలో పడి వివాహం చేసుకున్నారు. 2024 డిసెంబర్ 4న పెళ్లి ఘనంగా జరిగింది. మరోవైపు సమంత రూత్ ప్రభు కూడా తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. గత కొంతకాలంగా డేటింగ్ చేస్తున్న 'ఫ్యామిలీ మ్యాన్' దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకుంది. 2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో వీరి పెళ్లి జరిగింది. నాగ చైతన్య %-% శోభిత ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీకి సరిగ్గా మూడు రోజుల ముందు సమంత %-% రాజ్ వివాహం జరగడం కూడా అప్పట్లో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు నాగ చైతన్య, శోభిత, ఆమె సోదరి సమంతతో కలిసి దిగిన ఫోటో వైరల్ కావడంతో మరోసారి వీరి వ్యక్తిగత జీవితం వార్తల్లో నిలిచింది. చైతూ మాజీ భార్య పేరు, మరదలి పేరు ఒకటే కావడంతో నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. "సమంత అనే పేరుతో చైతన్య జీవితానికి స్ట్రాంగ్ కనెక్షన్ ఉంది" అంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు.

# బిగ్ బాస్ తెలుగు 9 విన్నర్‌గా కామన్ మ్యాన్ కళ్యాణ్ పడాల




బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్‌కు ఘనంగా ముగింపు పలికారు. ముందునుంచి వినిపిస్తున్న అంచనాలు, సోషల్ మీడియాలో సాగిన ప్రచారం, ఓటింగ్ ట్రెండ్స్ అన్నీ నిజమయ్యాయి. కామన్ మ్యాన్‌గా ఎంట్రీ ఇచ్చిన కళ్యాణ్ పడాల ఈ సీజన్ విన్నర్‌గా నిలిచారు. ఈ విషయాన్ని ఆదివారం సాయంత్రం జరిగిన గ్రాండ్ ఫినాలేలో హోస్ట్ నాగార్జున అధికారికంగా ప్రకటించారు. చివరి దశకు తనూజ, కళ్యాణ్ మాత్రమే మిగలగా, ఇద్దరికీ నాగార్జున రూ.20 లక్షల ఆఫర్ ఇచ్చారు. అయితే టైటిల్ కోసమే ఆడుతున్నామని ఇద్దరూ ఆ ఆఫర్‌ను తిరస్కరించారు. అనంతరం స్టేజ్‌పైకి తీసుకొచ్చిన నాగార్జున విన్నర్‌ను ప్రకటించగా, కళ్యాణ్ పేరు వినిపించడంతో స్టూడియో మొత్తం హర్షధ్వానాలతో మార్మోగింది.దీంతో తనూజ రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఇంతవరకు అండగా నిలిచిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ఆడియెన్స్ సపోర్ట్ వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. అయితే విన్నర్‌గా కళ్యాణ్ పేరు ప్రకటించిన వెంటనే ఆమె ముఖంలో నిరాశ స్పష్టంగా కనిపించింది. ట్రోఫీ గెలిచిన వెంటనే కళ్యాణ్ పడాల భావోద్వేగానికి లోనయ్యారు. స్టేజ్‌పై నేలను తాకి ముద్దు అని చెప్పానని, ఇప్పుడు కప్ కొట్టి చూపించానని అన్నారు. తల్లిదండ్రులు పెంపకం, విలువలే తనను ఇంత దూరం తీసుకొచ్చాయని భావోద్వేగంగా వెల్లడించారు. "వాళ్లు లేనిదే నేను లేను" అంటూ కళ్లలో నీళ్లు పెట్టుకున్నారు.ఇంకా మాట్లాడుతూ ఈ విజయంలో తనకు అండగా "నువ్వు చేయగలవు అని నన్నుప్రోత్సహించింది తనూజే. ఈ సక్సెస్‌లో ఆమెకు కూడా ", తెలియని వాళ్లు ఎంతోమంది తమ కుమారుడికి మద్దతుగా నిలిచారని, అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ్ విన్నర్‌గా నిలవడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. విన్నర్‌గా కళ్యాణ్‌కు ప్రైజ్ మనీ, కారు గిఫ్ట్‌తో పాటు మరో బంపర్ ఆఫర్ కూడా లభించింది. రోఫ్ కంపెనీ తరఫున అదనంగా రూ.5 లక్షల ప్రైజ్ మనీ అందజేయడం విశేషంగా నిలిచింది. మొత్తంగా బిగ్ బాస్ తెలుగు 9 సీజన్ కామన్ మ్యాన్ విజయం తో చరిత్రలో మరో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.

# ఉత్కంఠ గొలిపే ఉల్కాపాతం



శంబాల' ట్రైలర్ ఇప్పుడే చూశాను. అద్భుతంగా ఉంది. ఇలాంటి సినిమాలనే ఇప్పుడంతా ఇష్టపడుతున్నారు. ట్రైలర్ ప్రామిసింగ్‌గా ఉంది. నేపథ్యంలో వచ్చే ఇంగ్లిష్ సాంగ్ అదిరిపోయింది. ఈ సినిమాతో ఆదికి మంచి విజయం దక్కాలి.' అని అగ్ర హీరో నాని అన్నారు. ఆది సాయికుమార్ హీరోగా రూపొందిన సైంటిఫిక్, మైథలాజికల్ థ్రిల్లర్ 'శంబాల'. యుగంధర్ ముని దర్శకుడు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్‌రెడ్డి నిర్మాతలు. ఈ నెల 25న సినిమా విడుదల కానున్నది. ప్రమోషన్లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. అగ్ర హీరో నాని ట్రైలర్‌ని ఆవిష్కరించి పై విధంగా స్పందించారు. ఇక ట్రైలర్ చూస్తే.. ఆకాశంలో ఉల్క పడటంతో ట్రైలర్ మొదలైంది.'పంచభూతాల్ని శాసిస్తుందంటే ఇది సాధారణమైన శక్తికాదు' అనే డైలాగ్‌తో ఆ ఉల్క శక్తిని చూపించారు. ఊళ్లో అంతా వింతగా ప్రవర్తించడం, ఉల్కను కట్టడి చేసేందుకు పూజాలు చేయడం, ఈ మిస్టరీని ఛేదించేందుకు నాస్తికుడైన హీరో రంగంలోకి దిగడం.. 'కాశీ కాకమ్మ మజిలీకథలు ఊరి జనాలకు చెప్పండి.. నాక్కాదు' అని హీరో అనడం.. ఇలా ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ కె.బంగారి, సంగీతం: శ్రీచరణ్ పాకాల, నిర్మాణం: షైనింగ్ పిక్చర్స్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861